

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
ఆదిలాబాద్
మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్
మంగళవారం 06 జనవరి 2026 పేజీలు 07


ప్రజావాణి దరఖాస్తులను

# త్వరగా పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**





**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ మేజర్ న్యూస్ :** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య, డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణం రామ్ నగర్ కు చెందిన కోమాకుల పోచమ్మ తనకు లక్సెట్టిపేట మండలం ఉత్కూర్ చౌరస్తా శివారులో గల భూమిని కొందరు అక్రమంగా తీసుకున్నారని, ఈ విషయమై విచారించి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. లక్సెట్టిపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన తిప్పని అనిత తాను రిజిస్ట్రేషన్ దస్తావేజు ద్వారా కొనుగోలు చేసిన భూమిని తన పేరిట రెవెన్యూ రికార్డులలో జమాబంది చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జన్నారం మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన నాయిని లక్ష్మి గ్రామపంచాయతీ రోడ్డు నుండి తన ఇంటికి రాకపోకలు సాగించేందుకు గల త్రోవను ఉద్దేశం పూర్వకంగా మూసివేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణంలోని వార్డు నెంబర్ 32కు చెందిన బాల కవిత తాను ఇందిరమ్మ ఇంటి కొరకు దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వ ఉద్యోగులుగా చూపిస్తుందని, తనకు ఉద్యోగం లేదని, వివరాలను సవరించి తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణంలోని పాత గర్మిళ్ళ ప్రాంతానికి చెందిన అందే లక్ష్మి తనకు భూమి ఉందని ఇల్లు నిర్మించుకునేందుకు ఇందిరమ్మ ఇంటి పథకం వర్తింపజేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణం ఎన్.టి.ఆర్. నగర్ కు చెందిన చింతల లక్ష్మి తన భర్త చనిపోయారని, ఎల్లంపల్లి బ్యాక్ వాటర్ ప్రమాదంలో తన కుమారుడు సైతం మృతి చెందినందున, తనకు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హైటెక్ సిటీ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మంచిర్యాల పట్టణంలోని 29వ వార్డు లో విద్యుత్ దీపాలు, ఓపెన్ జిమ్ పరికరాల మరమ్మత్తులు, గ్రీన్ మ్యాట్ ఏర్పాటు, మూత్రశాలలు ఇతర సౌకర్యాలు కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తుల్లో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి

# త్వరగా పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**మంచిర్యాల ప్రతినిధి,జనవరి 05,సూర్య మేజర్ న్యూస్ :** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో



జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. జిల్లాలోని రెబ్బెన మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన దుర్గం అమ్మక్క గ్రామ శివారులో గల ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాగజ్ నగర్ మండలం అంకుసాపూర్ గ్రామానికి చెందిన సోగాల సోమయ్య తన పేరిట గ్రామంలో పట్టా భూమి ఉందని, మోకాపై తక్కువగా ఉందని చూపుతున్నారని, కొలతలు చేసి హద్దులు నిర్ధారించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.కాగజ్ నగర్ పట్టణానికి చెందిన కంపెల లలిత తన కుమారుడు భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తూ మరణించినందున భీమా డబ్బులు ఇప్పించాలని

---

నాగోబా జాతరకు


# పటిష్ట ఏర్పాట్లు

**- జిల్లా కలెక్టర్ రాజార్షి షా**



**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్‌లోని చారిత్రక నాగోబా దేవాలయంలో ఈ నెల 18 నుంచి 25 వరకు నిర్వహించనున్న నాగోబా జాతరకు పటిష్టమైన ఏర్పాట్లు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ రాజార్షి షా తెలిపారు. సోమవారం నాగోబా దేవాలయాన్ని జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి యువరాజ్ మర్మాట్ లు కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగోబా జాతర, దర్బార్ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఈ నెల 18 నుంచి 25 వరకు నాగోబా జాతర నిర్వహించనున్న నేపథ్యంలో, నాగోబా ఆలయంలో జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీఓ లకు ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రిక అందజేసి అధికారికంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా లక్షలాది మంది భక్తులు నాగోబా జాతరకు తరలివస్తారని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తోందని తెలిపారు. గతంలో మంజూరైన తాత్కాలిక, శాశ్వత నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయడానికి ప్రభుత్వం నుంచి నిధులు విడుదలైనట్లు చెప్పారు. జాతర ప్రారంభానికి ముందే అన్ని పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నాగోబా జాతరలో శాశ్వతంగా ఏర్పాటు చేసే మౌలిక సదుపాయాల నిర్మాణాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కలెక్టర్ తెలిపారు. తాత్కాలికంగా భక్తులకు అవసరమైన ఏర్పాట్లు, అలాగే శాశ్వత నిర్మాణ పనుల కోసం విడుదలైన నిధులను సకాలంలో, లక్ష్యాలకు అనుగుణంగా వినియోగించి పనులను వేగవంతం చేయాలని సూచించారు. నాగోబా జాతర ఏర్పాట్లు, భక్తుల మౌలిక సదుపాయాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం పర్యవేక్షణ కొనసాగుతోందని పేర్కొన్నారు. జాతరకు వచ్చే భక్తుల కోసం తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ సరఫరా, తాత్కాలిక మరుగుదొడ్లు, విశ్రాంతి కేంద్రాలు పటిష్టంగా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. జాతర ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఐటిడిఏ, పోలీస్, వైద్యారోగ్య శాఖ, ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జాతరను విజయవంతం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పీఓ మాట్లాడుతూ, గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన నాగోబా జాతరను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఐటీడీఏ ఆధ్వర్యంలో ప్రత్యేక



చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ నెల 18న మహాపూజ, 22న దర్బార్ నిర్వహణ నేపథ్యంలో జాతర ప్రాంగణం, దర్బార్ హాల్, గోవాడ్, కోనేరు ప్రాంతాలను కలెక్టర్, పీఓ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మెస్రం ఆనంద్ రావు, సభ్యులు దేవురావు, వెంకట్ రావు, తుకారాం, సర్పంచ్ మెస్రం శేకు, పూజారి, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

**జాతీయ స్థాయి యువజన ఉత్సవాల పోటీలకు ఎంపికైన వారిని అభినందించిన జిల్లా కలెక్టర్**

**- జాతీయ స్థాయి పోటీలలో జిల్లా గాయకులు సత్తా చాటాలి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ ప్రతినిధి జనవరి5,సూర్య మేజర్ న్యూస్.** జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి యువజన ఉత్సవాల పోటీల్లో ప్రతిభ కనబరిచి, జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన జిల్లాకు చెందిన విద్యార్థులను కలెక్టర్ అభిలాష అభినవ్, కలెక్టరేట్లోని తన చాంబర్లో సోమవారం అభినందించారు.యువజన ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన పాటల పోటీలలో విద్యార్థులు, ఏ. మంజుల,ఎస్. కావ్య,టి. శృతి అనుష్క, టి. సాత్విక, సాయి కృప, బి. గంగామణి, ఆర్. శ్రీనిధి, పి. శివప్రసాద్, ఎస్. బ్రహ్మయ్య ల బృందం ఉత్తమ ప్రతిభ కనబరిచింది. వీరు జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని కలెక్టర్ అభినందించారు. ఢిల్లీలో జరగబోయే జాతీయ స్థాయి పాటల పోటీలలో సత్తా చాటి, జిల్లా పేరు నిలబెట్టాలని ఆకాంక్షించారు. వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్ ను కలిసిన వారిలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

---

సబ్ స్టేషన్ ఏర్పాటుకు

# స్థల పరిశీలన

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల,జనవరి 05, సూర్య మేజర్ న్యూస్ :** వినియోగదారులకు ఎలాంటి అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు సబ్ స్టేషన్ ఏర్పాటు కొరకు స్థలాన్ని పరిశీలించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని హాజీపూర్ మండలం రాపల్లి ప్రాంతంలో సబ్ స్టేషన్ ఏర్పాటు కొరకు మండల తహసిల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండే తో కలిసి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య

**- జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్**




**మంచిర్యాల,జనవరి 05, సూర్య మేజర్ న్యూస్ :** జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ పరిధిలోని సంక్షమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్ అన్నారు. సోమవారం వసతి గృహాల సంక్షమ అధికారులతో జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖ ఉపసంచాలకులు మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ పరిధిలో కొనసాగుతున్న సంక్షమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన పూర్తి సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల నమోదులో నిర్దేశించిన లక్ష్యన్ని పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని, వసతి గృహాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తత చర్యలు చేపట్టాలని తెలిపారు. అనంతరం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ పరిధిలోని వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ విద్యార్థులు తయారుచేసిన 2026 నూతన సంవత్సరం గ్రీటింగ్ కార్డులను జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, అన్ని శాఖల అధికారులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎ ఎస్ డబ్ల్యూ ఓ ధర్మానంద్ గౌడ్, డి.చందన, కుమారస్వామి, వసతి గృహ సంక్షమ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను క్షత్రస్థాయిలో పరిశీలించి

# త్వరగా పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

మొదటి పేజీ తరువాయి...

అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ మండలం ఈదులవాడ గ్రామానికి చెందిన మారేశెట్టి వెంకయ్య తాను సాగు చేస్తున్న భూమిని ఆన్ లైన్ లో ఎక్కించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మండలం చిర్రకుంట గ్రామానికి చెందిన రామ్ టెంకి అమ్ము బాయి తన ఆధీనంలో గల



వ్యవసాయ భూమిని పట్టా చేసి ఇవ్వాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాగజ్ నగర్ మండలం దుర్గా నగర్ కు చెందిన సుధీర్ మిస్త్రి తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. పెంచికలపేట మండలం ఎల్కపల్లి గ్రామానికి చెందిన చందా కరుణాకర్ తనకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కొరకు ప్రభుత్వ స్థలం ఇవ్వాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును క్షత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించే దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, దరఖాస్తుదారులకు భరోసా కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిగ్నల్ కోసం 'ఎత్తుపల్లాలు' కోసుపటేల్‌గూడలో ప్రజల గోగోలు

**- ఇంటిమీద చదువులూ చెట్లమీద కాల్స్**

**- అత్యవసర కాల్స్ కూడా కష్టకరమే**

**- నెట్‌వర్క్ కోసం గ్రామస్తుల తిప్పలు**

**సిరికొండ జనవరి 5, సూర్య మేజర్ న్యూస్**

టెక్నాలజీ ఎంత వేగంగా దూసుకెళ్లినా కొన్ని గ్రామాల్లో మాత్రం ప్రాథమిక సదుపాయాలే అందని ద్రాక్షగా మారాయి. సిరికొండ మండలంలోని కోసుపటేల్‌గూడలో మొబైల్ సిగ్నల్ సమస్య ప్రజలను తీవ్రంగా ఇబ్బందిపెడుతోంది. గ్రామంలో నిల్చొని ఫోన్ మాట్లాడటం ఏమో కల లాంటిది. ఇంటిమీదకు ఎక్కా అదికూడా ఒక ప్రత్యేక మూలలో, మొబైల్‌ను ఆకాశం వైపు చాచి నిలబడితే మాత్రమే ఒక్క బార్ కనిపిస్తోంది. అది కూడా కొన్నిసెకండ్ల పాటు మాత్రమే.

## ఎత్తైన చోటే సిగ్నల్స్

గ్రామ యువకులు, విద్యార్థులు, ఉద్యోగార్థులు ప్రతిరోజూ ఇదే తంటాలను పడుతున్నారు. ఆన్‌లైన్ క్లాసులు, వెబ్ టెస్టులు, బ్యాంకు ఓటీపీ లు, అత్యవసర



కాల్స్ ఏదైనా కావొచ్చుసిగ్నల్ దొరకక పది నిమిషాలు ప్రయత్నించి విసిగిపోయి ఇంటి పైకి ఎక్కడం వారి దినచర్యగా మారింది. కొంతమంది విద్యార్థులు సిగ్నల్ కోసం ఇంటిపైనే చదువుకోవాల్సి వస్తోందంటున్నారు. వర్షం పడినా వేడి మండినా సూర్యుడు మాడ్చినా నెట్‌వర్క్ కోసం బయటే గడపాల్సి వస్తోంది.

## 5జీ దేశంలో మేమింకా చెట్లమీదే..!

ఏ కాలంలో ఉన్నామో ఏ పరిస్థితుల్లో ఉన్నామో చూడండి. మిగతా దేశం 5జీ అంటుంటే మేమింకా సిగ్నల్ కోసం చెట్ల మీదికి ఎక్కాలి, ఇళ్ల పైకప్పులపై తిరగాలి. ఇది మా గ్రామానికి అవమానం! అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యంపై కూడా గ్రామ ప్రజలు మండిపడుతున్నారు. ఎన్నిసార్లు కంప్లయింట్లు చేసినా స్పందనే లేదని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సమస్య గురించి ఎవరికి చెబితే వారే కాల్ చేయమంటారు. కాల్ ఎలా చేస్తాం? ఇక్కడ సిగ్నల్ లేదు అన్నదే మా సమస్య! అని గ్రామస్తుల మాటల్లో అసహనం వెల్లివిరుస్తోంది.

## టవర్ ఏర్పాటు చేయాలని డిమాండ్...

జియో, ఎయిర్టెల్ కంపెనీలు గ్రామంలో టవర్ ఏర్పాటు చేయాలని, లేదా కనీసం తాత్కాలిక బూస్టర్లు పెట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు. త్వరలో స్పందించకపోతే గ్రామస్థులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టే అవకాశముందని హెచ్చరిస్తున్నారు. ఈ సమస్య పరిష్కారానికి అధికారులు వెంటనే రంగంలోకి దిగాలని, కోసుపటేల్‌గూడ ప్రజలు ఎదురుచూస్తున్నారు.

# బోరింగ్ మరమ్మత్తు చేపించిన సర్పంచ్ హన్మంత్ రావు

**తిర్యాణి, సూర్య మేజర్ న్యూస్**

ముల్కలమంద గ్రామ ప్రజల మంచినీటి కష్టాలు గ్రహించి అధికారులతో మాట్లాడి ప్రజల దాహర్తి తీర్చిన ముల్కల మంద సర్పంచ్ హన్మంత్రావుఈ



కార్యక్రమం లో పంచాయతీ సెక్రటరీ గ్రామ ప్రజలు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉత్తమ మహిళా ఉపాధ్యాయురాలుకు సన్మానం

**దస్తురాబాద్, జనవరి 05 ,సూర్య మేజర్ న్యూస్:**




ఇటీవలే సావిత్రి భాయి పూలే జయంతి సందర్భంగా నిర్వహించిన మహిళా ఉపాధ్యాయ దినోత్సవలో భాగంగా జిల్లా ఉత్తమ మహిళా ఉపాధ్యాయురాలుగా ఎంపిక అయిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పెర్కపల్లి ఉపాధ్యాయురాలు చింతల రాధికను సోమవారం రోజున మండల విద్యాధికారి గంగాధర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ పాఠశాలలో అత్యుత్తమ సేవలు అందిస్తూ పాఠశాలలో పిల్లలపై ప్రత్యేక శ్రద్ధతో అదనపు తరగతుల నిర్వహణ మరియు ఒక సంవత్సర కాలంలో కేవలం నాలుగు సెలవులు వాడుకోవడం తనకు వృత్తిపట్ల ఉన్న అంకితభావానికి నిదర్శనం అని అన్నారు. అవార్డు మన మండల ఉపాధ్యాయురాలికి రావడం పట్ల హర్షం వక్యం చేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుంగూరి వెంకట్రాజం, సి ఆర్ పి తిరుపతి మరియు పిల్లలు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ఆసిఫాబాద్, జనవరి 05,సూర్య మేజర్ న్యూస్ :**

ఇంటర్నెట్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్సై కమలాకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్రం విభాగం, ఎన్ఎస్ఎస్, పోలీస్ కళాజాత బృందం ఆధ్వర్యంలో అధ్యాపకురాలు చైతన్య



అధ్యక్షతన విద్యార్థినులకు నిర్వహించిన సైబర్ నేరాలపై అవగాహన సదస్సుకు ప్రిన్సిపల్ శారదతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. డబ్బులకు సంబంధించి ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్లకు వచ్చే లింకులను ఓపెన్ చేయకూడదని, ఓటీపీలు ఎవరికి చెప్పకూడదని సూచించారు. నేరాల పట్ల అప్రమత్తంగా లేకుంటే డబ్బులు కోల్పోయే ప్రమాదం ఉంటుందన్నారు. మోసపోయామని తెలిసిన వెంటనే దగ్గరలోని బ్యాంకులను లేదా కస్టమర్ సర్వీస్ నెంబర్ సంప్రదించాలని తెలిపారు. ఇటువంటి సైబర్ నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలన్నారు. నూతన అప్లికేషన్ వినియోగించేటప్పుడు ఒకటికి రెండుసార్లు సరి చూసుకోవాలన్నారు. సైబర్ నేరాలకు గురైనట్లు గుర్తించిన వెంటనే 1930 కు లేదా 100 నెంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సంధ్యారాణి, ఎన్ఎస్ఎస్ ఇన్చార్జి గంగాలక్ష్మ పాల్గొన్నారు.

# కాగజ్నగర్ ఇన్చార్జ్ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ పై చర్య తీసుకోవాలి

**- జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన ఎంసిపిఐయు పార్టీ నాయకులు**

**బెల్లంపల్లి, జనవరి 05, సూర్య మేజర్ న్యూస్:**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ఎంసిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం మంచిర్యాల జిల్లా ఎంసిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ కాగజ్నగర్ పట్టణంలోని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ పై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా, అసిస్టెంట్ లేబర్ ఆఫీసులో రెక్కడితేగాని డొక్కడిని అమాయక ప్రజల పట్ల ఇష్టాను సారంగా వ్యవహరిస్తూ, ఇన్చార్జ్ తీసుకున్న రోజు నుండి, 3,4 నెలలు కావస్తున్నా కూడా ఒక్క ఫైల్ ని కూడా ముందుకు పంపించకపోవడం అనేది చాలా సిగ్గుచేటు. ప్రభుత్వం నుండి వచ్చే బెనిఫిట్స్ సరిగ్గా అందించడం లేదని మూడు రోజులు ఇన్చార్జిగా ఉన్నప్పటికిని ఫోన్ చేస్తే గాని రెస్పాండ్ కాక ప్రజలను నానా ఇబ్బందులకు గురిచేస్తుందని వెంటనే పేద ప్రజలకు వచ్చే బెనిఫిట్స్ను అందేలాగా చూడాలని, అమాయక ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని, రెగ్యులర్ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ను నియమించాలని లేనియెడల ఎంసిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో తగు ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాం అని అన్నారు.



సూర్య www.suryaa.com



## ఖానాపూర్ కృష్ణవేణి పాఠశాలలో పోషక ఉపాధ్యాయ సమావేశం

**ఖానాపూర్ రూరల్, జనవరి 05, సూర్యా మేజర్ న్యూస్:**

సూర్య మేజర్ న్యూస్ ఖానాపూర్ మండల కేంద్రంలో కృష్ణవేణి పాఠశాలలో పదవ తరగతి సంబంధించిన విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు పాఠశాల యజమాన్యం సోమవారం రోజున సమావేశం నిర్వహించిడం



జరిగింది ఈ సందర్భంగా పదవ తరగతి సంబంధించిన పాఠ్య ప్రణాళిక పూర్తి చేయడం ఒక దఫా పునర్చన పరీక్షలు నిర్వహించి వాటికి సంబంధించిన ఫలితాలను తల్లిదండ్రులతోని చర్చించడం ఇట్టి కార్యక్రమంలో విద్యార్థుల యొక్క భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని చదువుతోపాటు వారి ఆరోగ్యం పైన కూడా శ్రద్ధ చూపాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ తల్లిదండ్రులను సూచించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి వారికి పరీక్ష పైన ఎలాంటి భయానికి గురికాకుండా ఉండాలని పాఠశాల డైరెక్టర్ గాళ్ళ శ్రీనివాస్ వివరించడం జరిగింది ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యా యులను పాఠశాల డైరెక్టర్ గాండ్ల శ్రీనివాస్ ధన్యవాదాలు తెలపడం జరిగింది.

## సబ్ కలెక్టర్కు డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల వినతి

**కాగజ్ నగర్, జనవరి 5, సూర్య మేజర్ న్యూస్ :**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం లో సోమవారం రోజు సబ్ కలెక్టర్ శ్రద్ద శుక్ల ను డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు కలిసి గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో తమకు లక్కీ డీప్ ద్వారా వెళ్లిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను తమకే కేటాయించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రస్తుత కాంగ్రెస్



ప్రభుత్వము మల్లీ వేరే వారికి కేటాయిస్తుందేమోననే భయంతో ఈరోజు సబ్ కలెక్టర్కు వినతి పత్రం ఇచ్చామని తెలిపారు. నిరుపేదలమైన మాకు అన్యాయం జరగకుండా మా ఇళ్ళను మాకే త్వరగా అప్పగించాలని ప్రజా ప్రతినిధులను, అధికారులను వేడుకుంటున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఈర్ల సునీల్, షైక్ ఇంతియాజోద్దీన్, గడిపేలి వెంకటేష్, సోన్లే రమేష్ లబ్ధిదారులు రాజు, ఎస్ లక్ష్మ, మంచాల మాదవి, లింగంపెల్లి సంధ్య, కే. సరోజ, జనగామ పద్మ, శంకర్, షరీఫ్ అమీర్, సాగర్, నిరోషా, తిరుపతమ్మ, డి. పద్మ,శారద, అజార్ ఖాన్, నిర్మల, శ్యామల, లింగంపెల్లి సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తలతో సమావేశం డాక్టర్ సద్దాం

**నేరడిగొండ జనవరి 5 సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని ప్రభుత్వ ఏరియా దవాఖానలో ఆయా గ్రామాలలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలతో సోమవారం డాక్టర్ సద్దాం సమావేశం



నిర్వహించారు. ఈ సమావేశం లో డాక్టర్ సద్దాం ఆశా కార్యకర్తలకు పలు వ్యాధులపై వ్యాధి బారిన పడిన వారిని ప్రభుత్వాసుపత్రికి తీసుకురావా లని ఆశా కార్యకర్తలకు సూచిం చారు. క్షయ వ్యాధి కుష్టి వ్యాధి, బిపి, షుగర్, ఇమ్యునైజేషన్ ఆశా కార్యకర్తలకు వ్యాధిగ్రస్తులను గుర్తించి తీసుకురావాలని తెలియజేశారు ఆశా కార్యకర్తలు టిబి ఉన్న వ్యాధిగ్రస్తునికి తేమడ తేవడానికి డబ్బులు ఇవ్వాలని, వారిని తీసుకొని ఆసుపత్రికి తీసుకురావాలని డాక్టర్ సద్దాం ఆశా కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఏ సంతోష్, స్వర్ణలత, ఎం ఎల్ హెచ్ పి,ఎస్ మౌనిక, వాణి,ఏఎన్ఎమ్స్ గంగామణి, రాణి, అంబి బాయ్, కల్పన విజయలక్ష్మ,సౌందర్య, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ రెడ్డి నరసయ్య,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## శ్రీరాంపూర్ ఏరియాలో సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ పై శిక్షణ శిబిరం

**శ్రీరాంపూర్, జనవరి 05, సూర్యా మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియాలోని వివిధ గనులలో పనిచేస్తున్న ఐదు సంవత్సరాల లోపు ఉన్న జనరల్ అసిస్టెంట్లు, బదిలీ వర్కర్లకు ఇంప్లిమెంటేషన్ ఆఫ్ సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ అంశంపై రెండు రోజుల శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ శిబిర ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ, సింగరేణి సంస్థలో పనిచేసే ప్రతి ఉద్యోగి సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఉద్యోగులు తమ పనిని నిర్వర్తించే ప్రతి దశలో జాగ్రత్తగా వ్యవహరించి, రక్షణతో కూడిన ఉత్పాదకత సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని, రక్షణ చర్యలను ఎల్లవేళలా గుర్తుంచుకొని పని చేస్తే ప్రమాదాలను నివారించవచ్చని, ఈ శిక్షణ తరగతులు ఉద్యోగులకు తమ పనిలో నైపుణ్యం పెంపొందించుకునేందుకు ఉపయోగపడతాయని, వీటిని సమర్ధవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ‹రక్షణే ప్రథమం – రక్షణ ఎల్లప్పుడూ› అనే నినాదంతో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. శ్రీరాంపూర్ ఏరియాలో శిక్షణ శిబిరం తేదీ 05 జనవరి 2026 నుండి 05 ఫిబ్రవరి 2026 వరకు పది బ్యాచ్ లుగా నిర్వహించడం జరుగుతుందని ప్రతి బ్యాచ్ లో సుమారు 50 మంది ఉద్యోగులు శిక్షణ శిబిరంలో పాల్గొంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ రఘుకుమార్, ఎస్ఓ టు జిఎం ఎన్. సత్యనారాయణ, గుర్తింపు సంఘం అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ మోత్కూరి కొమరయ్య, ఏరియా రక్షణాధికారి విజయ్ కుమార్, వృత్తి శిక్షణ కేంద్రం మేనేజర్ కమ్రుద్దీన్, సిమ్ టార్ డీజీఎం విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## వేడి నీటి స్నానాల కోసం విద్యార్థుల ఇక్కట్లు

**తిర్యాణి జనవరి 5, సూర్య మేజర్ న్యూస్**

తిర్యాణి ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో సుమారు 200 మంది విద్యార్థులు ఉన్నారు. కానీ చలికాలంకావడంతో స్నానాలా కోసం ఏర్పాటు







చేసిన వేడినీళ్ల యంత్రం, ఒక కుటుంబానికి సరిపోయేది అమర్చడంతో పిల్లలకి సరిపడా నీళ్లు అందకపోవడం తో చాలా మంది పిల్లలు స్నానాలు చేయక ఇబ్బంది పడుతున్నారు. ఏజెన్సీ ప్రాంతం చుట్టూ అటవీ ప్రాంతం ఉండడంతో చలి తీవ్రత 5 డిగ్రీలకి పడిపోతుంది. కొంతమంది పిల్లలు ఈకష్టాలకి రోజుల తరబడి స్నానాలు చేయకపోవడంతో చర్మ రోగాల బారిన పడి అవస్థలుపడుతున్నారు. అధికారులు సమస్యని పరిష్కరించి మా పిల్లలు కష్టాలు తీర్చాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## తప్పులతడక గా ఓటర్ లిస్ట్

### ఓటర్ లిస్టును సవరించాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో రోడ్డు పై ధర్నా

**ఖానాపూర్ టౌన్ జనవరి 5 సూర్య మేజర్ న్యూస్**

ఖానాపూర్ మున్సిపాలిటీ ఓటర్ లిస్ట్ తప్పులతడకగా ఉందని, దానిని వెంటనే సవరించాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద రోడ్డుపై బైఠాయించి అఖిలపక్ష నాయకులు ధర్నా చేసినారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎలక్షన్లలో ఓటు వేసిన వారి పేర్లు ఖానాపూర్ మున్సిపాలిటీ ఓటర్ లిస్టులో ఉన్నాయని ఆరోపించారు. ఒకే వ్యక్తి పేరు రెండు మూడు వార్డులలో ఉందని అన్నారు. ఒకే ఇంటి కుటుంబ సభ్యులకు వివిధ వార్డులలో ఓటు హక్కు కల్పించడంపై విస్మయం వ్యక్తం చేసినారు. ఓటర్ లిస్టు తయారీలో అధికారులు బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారని, తక్షణమే ఓటర్ లిస్టును సవరించాలని, లేనిచో కోర్టుకు వెళ్తామని హెచ్చరించారు. డబుల్ బెడ్ రూమ్ కాలనీ ని ప్రత్యేక వార్డుగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు నందిరామయ్య, గంగారావ్, ఆకుల శ్రీనివాస్, నల్ల రవీందర్ రెడ్డి, ఎనుగందుల నారాయణ, మహేందర్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్దే లక్ష్యం



**మామడ, జనవరి 05, సూర్యా మేజర్ న్యూస్**

సర్పంచ్ సోనియా గాయిద్పెల్లి గ్రామంలో తాగునీరు, పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యమిస్తామని సర్పంచ్ రాథోడ్ సోనియా సంతోష్ స్పష్టం చేశారు. సోమవారం నిర్వహించిన మొదటి పాలకవర్గ సమావేశంలో మాట్లాడారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో సహకరించాలని కోరారు. పల్లె ప్రగతికి ప్రతి ఒక్కరూ కంకణబద్దులై పని చేయాలన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ఆసిఫాబాద్ జనవరి 5, సూర్య మేజర్ న్యూస్**

ఇంటర్నెట్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్సై కమలాకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్రం విభాగం, ఎన్ఎస్ఎస్, పోలీస్ కళాజాత బృందం ఆధ్వర్యంలో అధ్యాపకురాలు చైతన్య




అధ్యక్షతన విద్యార్థినులకు నిర్వహించిన సైబర్ నేరాలపై అవగాహన సదస్సుకు ప్రిన్సిపల్ శారదతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. డబ్బులకు సంబంధించి ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్లకు వచ్చే లింకులను ఓపెన్ చేయకూడదని, ఓటీపీలు ఎవరికి చెప్పకూడదని సూచించారు. నేరాల పట్ల అప్రమత్తంగా లేకుంటే డబ్బులు కోల్పోయే ప్రమాదం ఉంటుందన్నారు. మోసపోయామని తెలిసిన వెంటనే దగ్గరలోని బ్యాంకులను లేదా కస్టమర్ సర్వీస్ నెంబర్ సంప్రదించాలని తెలిపారు. ఇటువంటి సైబర్ నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలన్నారు. నూతన అప్లికేషన్ వినియోగించేటప్పుడు ఒకటికి రెండుసార్లు సరి చూసుకోవాలన్నారు. సైబర్ నేరాలకు గురైనట్లు గుర్తించిన వెంటనే 1930 కు లేదా 100 నెంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సంధ్యారాణి, ఎన్ఎస్ఎస్ ఇన్చార్జి గంగాలక్ష్మ పాల్గొన్నారు.

## మండలస్థాయి క్రీడా ఎంపిక పోటీలు ప్రారంభం

**సారంగాపూర్, జనవరి 5, సూర్య మేజర్ న్యూస్**

మండలస్థాయి పాఠశాల క్రీడా ఎంపిక పోటీలు మండలంలోని చించోలి (బి) జడ్పిహెచ్ఎస్ పాఠశాల మైదానంలో సోమవారం రోజు ఘనంగా ప్రారంభ మయ్యాయి. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ వన్నెల సాయన్న,జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మండల విద్యాశాఖ అధికారి మహేందర్, పాఠశాల



ప్రధానోపాధ్యాయులు మునిందర్ రాజు, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులు మాట్లాడ తూ గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో క్రీడా ప్రతిభకు అపార అవకాశాలు ఉన్నా యని, విద్యార్థులు క్రీడలను కేవలం పోటీలుగా కాకుండా, ఆరోగ్యకరమైన జీవన విధానంగా అలవాటు చేసుకోవాలని సూచించారు. మండలం లోని వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులకు న్యాయమైన అవకాశాలు కల్పిస్తూ క్రీడా ఎంపికలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పోటీల ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులను జిల్లా స్థాయి క్రీడా పోటీలకు పంపించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల గేమ్స్ ఇంచార్జి పిడి అన్నపూర్ణ,జమున, పాఠశాల ఉపాధ్యాయులు సాయన్న,చంద్రయ్య, శంకర్, రవిరాజు, మహేశ్వర్, సునీత పోసాని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికల కొరకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

## - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**
జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కొరకు ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావులతో కలిసి ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపల్ కమిషనర్లు, వార్డు అధికారులు,బిల్ కలెక్టర్లతో మున్సిపల్ ముసాయిదా ఓటరు జాబితా,పోలింగ్ కేంద్రాల గుర్తింపు, కేంద్రాలలో ఏర్పాట్లు, మున్సిపల్ పరిధిలోని ఇంటి పన్ను వసూలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఈ నెల 8వ తేదీ వరకు ఓటరు జాబితాపై అభ్యంతరాలు స్వీకరించి పరిష్కరించాలని తెలిపారు. ఒకే కుటుంబంలోని ఓటర్లు ఒకే వార్డులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ఆసిఫాబాద్‌లో 20 వార్డులు, కాగజ్ నగర్ మున్సిపాలిటీలో 30వార్డులకు గాను పోలింగ్ కేంద్రాలలో వసతుల కల్పనకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. మున్సిపాలిటీలో 2025- 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఇంటి పన్ను, ఇతర పన్నులు 100 శాతం వసూలు చేయాలని, అన్ని వార్డులలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. ప్రతి రోజు ఇంటింటి నుండి చెత్తను సేకరించాలని,స్వచ్ఛ మున్సిపాలిటీలలో భాగంగా జిల్లాలోని ముంచిపాలిటీలను పరిశుభ్రంగా ఉంచేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు గజానన్, రాజేందర్, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల-పిల్లల బంధాన్ని బలోపేతం చేయడం కోసం హ్యాపీ క్లబ్

### - మందమర్రి శ్రీ చైతన్య పాఠశాలలో హ్యాపీ క్లబ్ కార్యక్రమం ఏర్పాటు.

### - పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.రమేష్


**మందమర్రి, జనవరి 05, సూర్య మేజర్ న్యూస్:**
మందమర్రి పట్టణం లోని శ్రీ చైతన్య పాఠశాల లో ఃహ్యాపీ క్లబ్ః కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రిన్సిపాల్ ఎం.రమేష్, డీన్ రవి మాట్లాడుతూ, సి బ్యాచ్ కు చెందిన 6 వ తరగతి నుండి 9 వరకు విద్యార్థు కు పాల్గొన్నారు. హ్యాపీ క్లబ్ అనేది తల్లిదండ్రులను, పిల్లలను సరదా ఆటలు,కార్యక్రమాల ద్వారా కలిపే ఒక కార్యక్రమం,ఇది పిల్లలతో బలమైన బంధాన్ని





పెంచుకోవడానికి,వారి భావోద్వేగ తెలివితేటలను మెరుగుపరచడానికి, ఆత్మవిశ్వాసాన్ని పెంచడానికి సహాయపడుతుంది. ఇది విద్యా సంస్థలలో విద్యార్థుల మానసిక శ్రేయస్సు, విద్యా విజయానికి తోడ్పడే ఒక కార్యక్రమమని తెలిపారు. హ్యాపీ క్లబ్ యొక్క ముఖ్య ఉద్దేశాలను తల్లిదండ్రులకు, పిల్లలకు తెలుపుతూ తల్లిదండ్రుల-పిల్లల బంధాన్ని బలోపేతం చేయడం,సరదా కార్యక్రమాల ద్వారా కుటుంబ సభ్యుల మధ్య అనుబంధాన్ని పెంచుతు, భావోద్వేగ వికాసంతో పిల్లల భావోద్వేగాలను అర్థం చేసుకోవడంలో, నియంత్రించడంలో సహాయపడుతుందని అంతేకాకఆత్మవిశ్వాసం పెంపునకు పిల్లలలో ఆత్మవిశ్వాసం పెంచడానికి కృషి చేస్తుంది.విద్యా విజయానికి తోడ్పాటులో విద్యా సంస్థలలోని పాఠ్యాంశాలతో పాటు, విద్యార్థులు చదువులో రాణించడానికి ఒక సానుకూల వాతావరణాన్ని సృష్టిస్తుందని హ్యాపీ క్లబ్ యొక్క కార్యక్రమ విశిష్ట వారు వివరించారు. ఈ కార్యక్రమంను నిర్వహించినందుకు వీరిని పాఠశాల యాజమాన్యం డైరెక్టర్ శ్రీవిద్య, చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్, ఏజీఎం అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజు లు అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ రవి, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇన్చార్జీలు సూకల సునీత, తిరుమల, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కొత్త నాయకులకు ఘన సన్మానం

**సిరికొండ, జనవరి 5 సూర్య మేజర్ న్యూస్**
నూతన జిల్లా సర్ మెడిగా రిమ్మ గ్రామానికి చెందిన తోడోసం అమృత్ రావు, రాయిగూడ గ్రామ సర్పంచ్ పేందూర్ లక్ష్మణ్ రావు, రిమ్మ సర్పంచ్ పెందుర్ బండు పటేల్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా, సిరికొండ మండలంలోని కోసుపటేల్ గూడ గ్రామస్తులు సోమవారం ఘనంగా స్వాగతం



పలికి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఆదివాసీ ప్రజల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని, మన గ్రామాలు కోర్టులు, పోలీస్ స్టేషన్లు చుట్టూ తిరగకుండా న్యాయవ్యవస్థను విశ్వసించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుంరం యాదోరావు, కొట్నాక పాండు, విద్యార్థి సంఘం అధ్యక్షులు పెందోర్ మహేందర్, సిడం నాగోరావ్, కోట్నక జంగు, పెందూర్ వెంకటేష్, గ్రామ పటేల్ కుమరం రావుజి, దేవరి కుమరం జంగుబాపు, నాయకులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## సింగరేణి ఉద్యోగుల సిఎంపిఎఫ్ సేవలు వేగవంతం

**బెల్లంపల్లి, జనవరి 05, సూర్య మేజర్ న్యూస్:**
సిఎంపిఎఫ్ కోల్ మైన్ ప్రావిడెంట్ ఫండ్ సేవలను వేగంగా ఉద్యోగులకు అందించేందుకు కృషి చేస్తున్నామని సీఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్ గోవర్ధన్ అన్నారు. సోమవారం గోలేటి లోని జనరల్ మేనేజర్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ లో 5వ విడత ప్రయాస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా




రీజినల్ కమిషనర్ గోవర్ధన్ మాట్లాడుతూ సీఎంపిఎఫ్ లావాదేవీలు అన్ని సికెర్స్ పోర్టల్ ద్వారా మాత్రమే జరుగుతున్నాయన్నారు. ఉద్యోగులు ఎలాంటి మధ్యవర్తులు లేకుండా సీఎం పిఎఫ్ సేవలను పారదర్శకంగా పొందవచ్చని తెలిపారు. బెనిఫిట్స్ కు అర్హులు, పెన్షన్, రివైజ్డ్ పెన్షన్ పట్ల అవగాహన కల్పించారు. ఉద్యోగుల సందేహాలకు సమాధానం ఇచ్చారు. పెన్షన్, సీఎంపిఎఫ్ దరఖాస్తులు పెండింగ్ ఉండకుండా చర్యలు చేపట్టామన్నారు. జీరో పెండింగ్ స్థాయికి తీసుకువచ్చేందుకు ప్రతి ఉద్యోగి కృషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం_ రాజమల్లు, పర్సనల్ హెచ్ఓడి ఎం. శ్రీనివాస్, సీఎంపిఎఫ్ ఉద్యోగులు మనోహర్, అనిత, జూనియర్ అసిస్టెంట్ శివ, అన్ని విభాగాల సంక్షేమ విభాగం క్లరికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మురళి మెమోరియల్ క్రికెట్ అకాడమీ ప్రథమ వార్షికోత్సవం

**బెల్లంపల్లి, జనవరి 05, సూర్య మేజర్ న్యూస్:**
బెల్లంపల్లి లోని మురళి మెమోరియల్ క్రికెట్ అకాడమీ ప్రథమ వార్షికోత్సవం ఆదివారం సాయంత్రం రైల్వే స్టేషన్ వద్దగల అకాడమీ ప్రాంగణంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అకాడమీ నిర్వాహకులు తమ అకాడమీకి సంవత్సర కాలంగా సహాయ సహకారాలు అందజేసిన పలువురికి క్రికెట్ పాఠాలు నేర్చుకుంటున్న చిన్నారుల తల్లిదండ్రులకు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా అకాడమీ నిర్వాహకులు అల్లం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎస్ జి ఎఫ్ లో అండర్ 14 అండర్ 17 అండర్ 19 విభాగంలో తమ వద్ద క్రికెట్ నేర్చుకుంటున్నా విద్యార్థులు రాష్ట్రస్థాయి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనారని, అలాగే హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలో కూడా ఎంపికైనారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, రీర్ గ్రూప్ చైర్మన్ రాజేష్ గౌడ్, ఎస్ జి ఎఫ్ కాలేజ్ పిడి బాబురావు, ఎస్ జి ఎఫ్ స్కూల్స్ ఆర్గనైజర్ గోపాల్ ఒకేషనల్ గ్రూప్ ప్రిన్సిపాల్ రాజేష్, కోచ్ గౌతం, న్యాయవాది నల్లుల సంగీత తదితరులు పాల్గొన్నారు.



## విద్యా వ్యవస్థను బలోపేతం చేసి నాణ్యమైన విద్య అందించేందుకు చర్యలు

### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా ఇన్చార్జి విద్యాధికారి దీపక్ తివారి

**ఆసిఫాబాద్ ప్రతినిధి,జనవరి 5, సూర్య మేజర్ న్యూస్ :**



ప్రభుత్వ విద్యావ్యవస్థను బలోపేతం చేసి విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా ఇన్చార్జి విద్యాధికారి దీపక్ తివారి అన్నారు. సోమవారం జిల్లాలోని కౌటాల మండలం బోదాంపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల కేంద్రంలోని శ్యాం మోడల్ ప్రైవేట్ పాఠశాల, బెజ్జూరు మండల కేంద్రంలోని ఓవర్మన్స్ అప్పూర్ ప్రైమరీ పాఠశాల, కాగజ్ నగర్ పట్టణంలోని శ్రీ విద్యా నికేతన్, శ్రీ విశ్వశాంతి ప్రైవేట్ ఉన్నత పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, పాఠశాలల నవీకరణ, విద్యా ప్రమాణాలు, పాఠశాల స్థాయి పెంపు, తరపతి కదా నిర్వహణ, ఆయా పాఠశాలల పరిసరాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యావ్యవస్థను బలోపేతం చేస్తూ ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా విద్య బోధన చేయడం జరుగుతుందని, విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించడం జరుగుతుందని తెలిపారు. స్థాయి పెంపుదల కోరుతున్న పాఠశాలలు నిబంధనల ప్రకారం అన్ని సౌకర్యాలను కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఆయా పాఠశాలలలో విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శివాజీ మహారాజ్ విగ్రహ స్థాపనకు భూమి పూజ

**సిరికొండ, జనవరి 5, సూర్య మేజర్ న్యూస్**
సిరికొండ మండలంలోని రాంపూర్ బి గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠ కోసం సోమవారం గ్రామ సర్పంచ్ పవర్ ప్రవీణ్ పురోహితులతో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవీణ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి పట్ల అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని, శివాజీ మహారాజ్ వంటి మహనీయుల విగ్రహ స్థాపన ద్వారా యువతలో దేశభక్తి, సామాజిక చైతన్యం పెంపొందుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మోరే బల్వంత్ రావు, మోరే చంద్రకాంత్, మోరే ఆనంద్, మోరే గణేష్, మోరే రామకృష్ణ, బోలెగె విష్ణు, గడ్డె ప్రదీప్, విష్ణు, సూర్యవంశీ రామచందర్, పెందూర్, ఇస్రు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణికి 103 దరఖాస్తులు

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించే అర్జీలను పరిశీలించి, క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ



మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పాల్గొని, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజావాణి ద్వారా వచ్చే ప్రతి దరఖాస్తు ప్రజల సమస్యలకు ప్రతిబింబమని, వాటిని నిర్లక్ష్యం చేయకుండా శాఖల వారీగా సమీక్షించి నిర్ణీత గడువులో పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు.ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, సామాజిక భద్రతా పెన్షన్లు, ఉపాధి హామీ పనులు, భూభారతి సమస్యలు తదితర అంశాలకు సంబంధించిన మొత్తం 103 అర్జీలు అందినట్లు తెలిపారు. ఆయా అర్జీలను సంబంధిత శాఖలకు వెంటనే పంపించి, సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రజలకు న్యాయం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని, సమస్యల పరిష్కారంలో జాప్యం జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ సలోని చాబ్ర, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

### - ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మార్మాట్

**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్:** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఉట్నూర్ సమగ్ర గిరిజన



అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మార్మాట్ అన్నారు. సోమవారం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల మండలం కోటపల్లి గ్రామానికి చెందిన వినోద్ తనకు పట్ట మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బేలా మండల కేంద్రానికి చెందిన కనకే శివకుమార్ తనకు ల్యాప్ ట్యాప్ అందించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జైనూర్ మండలం పానపటర్ గ్రామానికి ఆత్రం కాపీ బాయి తమకు లోన్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు పింఛన్, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇరుముడి ధరించి శబరి యాత్రకు బయలుదేరిన స్వాములు

**రామకృష్ణాపూర్, జనవరి 05, సూర్య మేజర్ న్యూస్**

అయ్యప్ప స్వామి మాల ధరించి మండల దీక్ష ముగించుకున్న రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన అయ్యప్ప స్వాములు స్థానిక గణేష్ మందిరంలో సోమవారం గురు స్వామి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఇరుముడులు ధరించి శబరిమల యాత్రకు బయల్దేరారు. స్వాములు మాలాదారులకు అత్యంత భక్తి శ్రద్ధలతో ఇరుముడి కట్టారు. అయ్యప్ప మాల ధరించిన ప్రతి భక్తుడు భక్తి మార్గములో నడుస్తూ నలుగురికి ఆదర్శప్రాయంగా నిలుస్తారని కృష్ణమూర్తి గురుస్వామి అన్నారు. దీక్షను దిగ్విజయం చేయడంలో కుటుంబ సభ్యుల సహకారం ముఖ్యపాత్ర పోషిస్తుందని, యాత్ర శుభకరంగా జరగాలని మణికంఠుడిని వేడుకున్నారు.



### నాగోబా జాతరకు

# పటిష్ట ఏర్పాట్లు

### -జిల్లా కలెక్టర్ రాజార్షి షా

ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్: నాగోబా దేవాలయాన్ని జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి యువరాజ్ మర్మాట్‌లు కలిసి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగోబా జాతర, దర్బార్ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.అనంతరం ఈ నెల 18 నుంచి 25 వరకు నాగోబా జాతర నిర్వహించనున్న నేపథ్యంలో, నాగోబా ఆలయంలో జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీఓ లకు ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రిక అందజేసి అధికారికంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా లక్షలాది మంది భక్తులు నాగోబా జాతరకు తరలివస్తారని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తోందని తెలిపారు. గతంలో మంజూరైన తాత్కాలిక, శాశ్వత నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయడానికి ప్రభుత్వం నుంచి నిధులు



విడుదలైనట్లు చెప్పారు. జాతర ప్రారంభానికి ముందే అన్ని పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నాగోబా జాతరలో శాశ్వతంగా ఏర్పాటు చేసే మౌలిక సదుపాయాల నిర్మాణాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కలెక్టర్ తెలిపారు. తాత్కాలికంగా భక్తులకు అవసరమైన ఏర్పాట్లు, అలాగే శాశ్వత నిర్మాణ పనుల కోసం విడుదలైన నిధులను సకాలంలో, లక్ష్యాలకు అనుగుణంగా వినియోగించి పనులను వేగవంతం చేయాలని సూచించారు. నాగోబా జాతర ఏర్పాట్లు, భక్తుల మౌలిక సదుపాయాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం పర్యవేక్షణ కొనసాగుతోందని పేర్కొన్నారు. జాతరకు వచ్చే భక్తుల కోసం తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ సరఫరా, తాత్కాలిక మరుగుదొడ్లు, విశ్రాంతి కేంద్రాలు పటిష్టంగా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. జాతర ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఐటిడిఏ, పోలీస్, వైద్యారోగ్య శాఖ, ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జాతరను విజయవంతం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా ఐటీడీఏ పీఓ మాట్లాడుతూ, గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన నాగోబా జాతరను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఐటీడీఏ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ నెల 18న మహాపూజ, 22న దర్బార్ నిర్వహణ నేపథ్యంలో జాతర ప్రాంగణం, దర్బార్ హాల్, గోవాడ్, కోనేరు ప్రాంతాలను కలెక్టర్, పీఓ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మెస్రం ఆనంద్ రావు, సభ్యులు దేవురావు, వెంకట్ రావు, తుకారాం, సర్పంచ్ మెస్రం శేకు, పూజారి, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అధికారులను కలిసిన జిల్లా సర్‌మెడి

### - సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**సిరికొండ, జనవరి 5 సూర్య మేజర్ న్యూస్**

జిల్లా సర్‌మెడిగా ఎన్నికైన రిమ్మ గ్రామానికి చెందిన తోడోసం అమృత్‌రావు సోమవారం సిరికొండ ఎస్సై పూజ, ఎంపీడీఓ ముహమ్మద్ రయీస్ ఉల్లా ను



మర్యాదపూర్వకంగా కలిసి ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆదివాసీలకు ఎదురవుతున్న ఇబ్బందులను ప్రాధాన్యంగా తీసుకుని తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. గ్రామాల అభివృద్ధి, పునాదిస్థాయి సదుపాయాల మెరుగుదల కోసం సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల అంచనాలకు అనుగుణంగా సేవలు అందించాలని, సమస్యలు ఎదురైన వెంటనే గ్రామస్థాయిలో స్పందన ఉండాలని పేర్కొన్నారు. అధికారులతో జరిగిన ఈ సమావేశం మర్యాదపూర్వక భేటీగానే కాక, భవిష్యత్ కార్యాచరణకు దారితీసే కీలక సూచనలతో సాగింది. ఈ కార్యక్రమంలో మండల తుడుం దెబ్బ అధ్యక్షులు కుమరం యాదోరావ్,కుమరం భీం అశయ సాధన అధ్యక్షులు కొట్నక్ పాండు, విద్యార్థి సంఘం అధ్యక్షుడు మహేందర్,సిడం నాగోరావ్,కొట్నక్ జంగు,పెందుర్ బండు పటేల్, మాజీ ఎంపీపీ పెందుర్ అమృత్ రావ్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామ పంచాయతీకి భూమి పూజ

**సిరికొండ, జనవరి 5 సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండలంలోని కొండాపూర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీకి సోమవారం కొండాపూర్ సర్పంచ్ తో పాటు సిరికొండ రాంపూర్ కుంటగూడ సర్పంచుల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తో కలిసి భూమి పూజ చేశారు. ఈ భూమి పూజ కార్యక్రమం గ్రామంలో కొత్త అభివృద్ధి పనులు, వసతులు ఏర్పాటుకు ప్రతీకగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో కొండాపూర్ సర్పంచ్ పట్టెపు లక్ష్మణ్, సిరికొండ సర్పంచ్ బొడ్డు దత్తత్రి, రాంపూర్ సర్పంచ్ పవార్ ప్రవీణ్, వాయిపెట్ సర్పంచ్ రాము, ఉపసర్పంచ్ తొడసం బాదు పటేల్, సిరికొండ ఉపసర్పంచ్ తోకల రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఇమామ్, రామారావు, షేక్ ఇమామ్, కంచం లక్ష్మణ్,యాదోరావ్, రషీద్, మైనారిటీ చైర్మన్ ఎండీ రంజాన్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ పార్టీ తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం - ఎంపి గొడం నగేష్, జిల్లా అధ్యక్షుడు రితీష్ రాథోడ్

**ఖానాపూర్ ,జనవరి 5 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని రాజుర, చందు నాయక్ తండా, సింగాపూర్ ఎగ్బాల్పూర్, సుర్జాపూర్ తదితర గ్రామాల్లో సోమవారం ఆదిలాబాద్ ఎంపి గొడం నగేష్, భాజపా నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితీష్




రాథోడ్ లు పర్యటించారు. ఈ సందర్భంగా ఖానాపూర్ బిజెపి మండల అధ్యక్షులు పుప్పాల ఉపేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని, వివిధ గ్రామాల్లో బిజెపి తరపున గెలిచిన సర్పంచులను శాలువాలతో సన్మానించి ,సత్కరించారు. అనంతరం పలు గ్రామాలలో వివిధ పనులకు శంకుస్థాపనలు చేసి, అభివృద్ధి కార్యక్రమాలను త్వరలో చేపడుతామని వారు అన్నారు. భవిష్యత్తులో బిజెపి సర్పంచులకు అండగా ఉంటామని వారు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో సర్పంచులు చేగంటి మల్లేష్, బక్కశెట్టి వెంకట్రాములు,రెడ్డి లక్ష్మనరేందర్, పెట్టేం రాధ చంద్రశేఖర్ హేమ్లానాయక్, ఉప సర్పంచ్ కాలేరి విలాస్, వార్డు మెంబర్స్ పెద్ది రమేష్, తోకల గంగన్న, ప్రభాకర్, వెంకటేష్, బాణవత్ దినేష్, రమేష్, శేఖర్, పోశెట్టి, కొండెరి సాయి, మహేష్, బీజేపీ నాయకులు తోకల బుచ్చన్న,రమణ రావు, పుప్పాల పవన్,కాలేరి రాజేందర్, నెరెళ్ల రాజేందర్, కుదుడుల మహేష్, తిరుమల గిరి,పిట్టల భూమన్న, మోహన్,ప్రవీణ్,చిట్యాల రాజుకుమార్,వేముల లక్ష్మణ్,గొంగ భీమన్న, తునికి. మహేందర్,ఎం. మహేందర్, ఇనుముల.స్వామి,పన్నెల సురేష్, దాడిశెట్టి కృష్ణ, తిరుమల్,ఆలిశెట్టి రాజశేఖర్, పంజాల శివ,బుచ్చిమల్లు యాదవ్, రాజేశ్వర్,కట్ట ప్రభాకర్,కోడారి.మొగిలి, పుప్పాల వెంకటేష్, అల్లకొండ మల్లేష్, జగన్,నర్సయ్య,రేండ్ల శంకర్, మచ్చెన్దర్, వెంకటి, శంకర్, మ్యూర నర్సాగౌడ్, సన్నీ తదితరులు ఉన్నారు.

## ఎగ్గం గ్రామంలో గ్రామ సభ నిర్వహణ

**భైంసా రూరల్,జనవరి 05,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం ఎగ్గం గ్రామంలోని గ్రామ పంచాయతీ భవనంలో గ్రామ సర్పంచ్ సిర్మన్ అనసూయ మహేందర్ అధ్యక్షతన10 గంటల సమయంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో ఏగ్గం,బాబల్గాం గ్రామంలోని సమస్యల గురించి చర్చలు జరిపి తొందరలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేసే విధంగా గ్రామసభ తీర్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సౌజన్య,ఉప సర్పంచ్ కదం లక్ష్మణ్,సీనియర్ నాయకులు గంగాధర్,వార్డ్ మెంబర్స్,ఆరోగ్య విభాగం అధికారులు,సీనియర్ లీడర్లు,గ్రామస్తులు పాల్గొన్నారు.



# భూమి ఇస్తామని మోసం చేసి తీసుకున్న డబ్బులు తిరిగి చెల్లించాలని ఆందోళన

## - దేవాపూర్ లో సీపతి రంజిత్ కుమార్ ఇంటి ముందు టెంట్ వేసి బాధితుల ధర్నా

**కాసిపేట, జనవరి 5, సూర్య మేజర్ న్యూస్.**

భూమి ఇస్తామని చెప్పి మోసం చేసి తీసుకున్న రూ.20 లక్షల డబ్బులు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కాసిపేట మండలంలోని దేవాపూర్ లో సీపతి రంజిత్ కుమార్ అనే వ్యక్తి ఇంటి ముందు మంచిర్యాల ఎంసీసీ శ్రీనివాస కాలనీకి చెందిన చీపిరిశెట్టి సుధాకర్ తన కుటుంబంతో ఆందోళనకు దిగారు. డబ్బులు తీసుకున్న సీపతి రంజిత్ కుమార్ ఇంటి ముందు కుటుంబంతో సహా టెంట్ వేసి మరీ బైఠాయించి ధర్నాకు దిగారు. 2020లో సీపతి రంజిత్ కుమార్ భూమి అమ్ముతామని చెప్పి రూ.20 లక్షలు తీసుకొని మోసం చేశాడన్నారు. డబ్బులు తిరిగి ఇవ్వాలని అడగగా ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారన్నారు. మా కుటుంబం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నామని, డబ్బులు ఇచ్చే వరకు తిరిగి వెళ్లమని బాధిత కుటుంబీకులు సీపతి రంజిత్ కుమార్ ఇంటి ముందు బైఠాయించి ఆందోళన చేపట్టారు. తమకు న్యాయం జరిగే వరకు ఆందోళన విరమించమని స్పష్టం చేశారు. దీంతో పోలీసులు చేరుకొని



పోలీస్ స్టేషన్ కు ఇరువురిని పిలిపించి మాట్లాడుతామని అప్పటి వరకు ఆందోళన విరమించాలని చెప్పడంతో ఆందోళన విరమించారు. అనంతరం కాసిపేట ప్రెస్ క్లబ్ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బాధిత కుటుంబీకులు చీపిరిశెట్టి సుధాకర్, అనసూర్యలు మాట్లాడారు. 2020లో శ్రీనివాస గార్డెన్ వద్ద భూమి ఉందని, భూమి అమ్ముతామని చెప్పి రూ.20 లక్షలు దేవాపూర్ కు చెందిన సీపతి రంజిత్ కుమార్ తీసుకున్నట్లు తెలిపారు. డబ్బులు ఇచ్చి రాయించుకున్న పత్రాలు, తిరిగి ఇస్తామని రాసి ఇచ్చిన మొత్తం పత్రాలను, ఒప్పంద పత్రాలు సాక్షలతో సహా చూపించారు. సింగరేణిలో పదవి విరమణ పొందగా వచ్చిన డబ్బులను మొత్తం పిల్లల భవిష్యత్తు కోసం భూమి కొనుగోలు చేసేందుకు సీపతి రంజిత్ కుమార్ కు అందించినట్లు తెలిపారు. కాని భూమి ఇవ్వకుండా తిప్పించుకుంటున్నారని, తర్వాత మోసపోయామని గ్రహించినట్లు తెలిపారు. ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలని చెప్పగా ఆసలు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు, అధికారులు తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబీకులు కొండ వెంకటేష్, శృతి పాల్గొన్నారు.

## మీ సేవా కేంద్రాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య

**మంచిర్యాల,జనవరి 5, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలోని మీ సేవా కేంద్రాల నిర్వాహకులు తమ కేంద్రాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, ఈ - డిస్ట్రిక్ట్ మేనేజర్ సునీల్ లతో కలిసి మీసేవ కేంద్రాల నిర్వాహకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా



అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మీసేవ కేంద్రాలు ప్రభుత్వానికి, ప్రజలకు వారిధిగా ఉంటూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షమ అభివృద్ధి పథకాల కొరకు దరఖాస్తు చేసుకునేందుకు వేదికగా పని చేస్తున్నాయని, మీ సేవ కేంద్రాల నిర్వాహకులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. మీసేవ నిర్వాహకులు తమ కేంద్రాల పని వేళలను ఖచ్చితంగా



పాటించాలని, వివిధ సేవలకు సంబంధించి దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం నిర్దేశించిన ధరల పట్టికను ప్రతి మీ సేవ కేంద్రంలో ప్రజలకు కనిపించే విధంగా ప్రదర్శించాలని తెలిపారు. నిర్దేశిక రుసుముకు మించి వసూలు చేయకూడదని, దరఖాస్తు సమయంలో జాగ్రత్తలు వహించాలని తెలిపారు. ప్రతి మీ సేవ కేంద్రంలో హెల్ప్ లైన్ నెంబర్, సంబంధిత తహసిల్దార్ పేరు, మొబైల్ నెంబర్ తప్పనిసరిగా ప్రదర్శించాలని తెలిపారు. మీసేవ కేంద్రాల కాల పరిమితి ముగిసిన వారు మార్చి లోగా తమ అనుమతులను పునరుద్ధరించుకోవాలని తెలిపారు. మీసేవ కేంద్రం పొందిన వారు మాత్రమే కేంద్రాన్ని నిర్వహించాలని, వివిధ సేవల నిమిత్తం మీ సేవ కేంద్రానికి వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కనీస సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అర్హత గల ప్రతి రైతుకు గుర్తింపు సంఖ్య కేటాయించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ ప్రక్రియ నిర్వహించేందుకు మీ సేవా కేంద్రాలకు అవకాశం కల్పించడం జరిగిందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యకు పరిష్కారం చూపిన సర్పంచ్

**మందమర్రి, జనవరి 5, సూర్య మేజర్ న్యూస్.**

మండలంలోని మామిడిగట్టు గ్రామపంచాయతీలో నెలకొన్న తాగునీటి సమస్యను సర్పంచ్ దివ్య - సతీష్ పరిష్కరించి గ్రామస్థుల ప్రశంసలు అందుకున్నారు. సోమవారం గ్రామంలోని నాలుగో వార్డ్ లో తాగునీరు సరఫరా చేసే బోర్ మోటర్ కు మరమ్మతులు చేపట్టి నీటి సరఫరా పునరుద్ధరించి శాశ్వత పరిష్కారం చూపారు. ఈ సందర్భంగా సర్పంచ్ దివ్య మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా బోరు మోటర్ చెడిపోయి గ్రామస్తులకు




నీటి సరఫరాలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్తులు తన దృష్టికి తీసుకు వచ్చారని తెలిపారు. గ్రామస్తులు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వెంటనే బోరుకు మరమ్మతులు చేపట్టి వాడుకలోకి తీసుకువచ్చానని తెలిపారు. గ్రామంలో ప్రజల ఇబ్బందులను తన దృష్టికి తీసుకువస్తే వెంటనే వాటి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు గ్రామ అభివృద్ధికి పాటు పడతానని స్పష్టం చేశారు. తాగునీటి సమస్యను తీర్చి స్పందించిన చర్యల పట్ల స్థానిక గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దుర్గం సరోజన, వార్డు మెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాకతీయ టెక్నో పాఠశాల అనుమతిని తక్షణమే రద్దు చేయండి
## కలెక్టర్ కు టీవీజెఎస్ జిల్లా అధ్యక్షులు బచ్చలి ప్రవీణ్ కుమార్ వినతి

**మంచిర్యాల, జనవరి 5, సూర్య మేజర్ న్యూస్.**

విద్యార్థుల భద్రత, ప్రజాహితం దృష్టిలో ఉంచుకొని మండలంలోని కాకతీయ టెక్నో పాఠశాలకు ప్రభుత్వం అక్రమంగా జారీ చేసిన ఓపెనింగ్ పర్మిషన్ ను తక్షణమే రద్దు చేయాలని తెలంగాణ విద్యార్థి జన సమితి (టీవీజెఎస్) జిల్లా అధ్యక్షులు బచ్చలి ప్రవీణ్ కుమార్ కోరారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ సెల్ లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిఓ నెంబర్-1 ప్రకారం నిబంధనలు ఉల్లంఘిస్తూ, కనీస మౌళిక సదుపాయాలు లేకుండానే, భవన నిర్మాణం పూర్తికాక ముందే, జాతీయ రహదారికి ఆనుకుని ప్రమాదకర స్థితిలో ఉన్నప్పటికీ అక్రమంగా ఓపెనింగ్ అనుమతి మంజూరు చేయడం సరైంది కాదన్నారు. భవనంలో తగినన్ని తరగతి గదులు, త్రాగునీటి సౌకర్యం, మరుగు దొడ్లు, ఆటస్థలం, అగ్ని ప్రమాద నివారణ చర్యలు, ప్రహరీ వంటి కనీస సౌకర్యాలు, భద్రతా చర్యలు లేక పోవడం బాధాకరమన్నారు. భవన నిర్మాణం పూర్తి కాక పోవడం, దీనికి తోడు జాతీయ రహదారి కి అనుకోని పాఠశాల భవనం ఉండడంతో విద్యార్థుల ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఓపెనింగ్ అనుమతులకు పారదర్శకంగా విచారణ చేయాల్సిన మండల విద్యాధికారి నామ మాత్రంగా విచారణ చేపట్టి జిల్లా అధికారులకు నివేదిక అందచేశారని మండల విద్యాధికారి నివేదిక ఆధారంగానే ఓపెనింగ్ అనుమతి మంజూరైందని ఆయన ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా మంజూరైన ఓపెనింగ్ పర్మిషన్ వెంటనే రద్దు చేసి, ఒపి అనుమతి వ్యవహారం పై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



## ఈవీఎం గోదాంని తనిఖీ కలెక్టర్

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**



ఈవీఎం గోదాం భద్రత నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్ల పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక శాంతినగర్లోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లు (ఈవీఎంలు) భద్రపరిచే గోదాంను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి నెలా నిర్వహించే సాధారణ తనిఖీల్లో భాగంగా గోదాంను సందర్శించిన కలెక్టర్, అక్కడి భద్రతా ఏర్పాట్లు, సీసీ_మెరాల పనితీరు, ఈవీఎంలపై ఉన్న సీల్ల స్థితి, ప్రవేశ, నిష్క్రమణ రిజిస్టర్లు తదితర అంశాలను నిశితంగా పరిశీలించారు. ఈవీఎంల భద్రతలో ఎలాంటి లోపాలకు తావు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించడంలో ఈవీఎంల సంరక్షణ కీలకమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం గోదాంలో నిర్వహణ ఉండాలని, భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని హెచ్చరించారు. ఈ తనిఖీలో ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు పంచపూల, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గుడుంబా లిక్కర్ విక్రయదారులు బైండోవర్

**రామకృష్ణాపూర్, జనవరి 05, సూర్య మేజర్ న్యూస్**

రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ గుడుంబా, లిక్కర్ విక్రయాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. గుడుంబా, లిక్కర్ విక్రయాలకు పాల్పడుతున్న ముగ్గురు(3)వ్యక్తులను గుర్తించి,వారిని మందమర్రి




త్ ఎ ా శీ ల్ దా ర్ (ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్) ముందు సోమవారం హాజరుపరిచి బైండోవర్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై భూమేష్ మాట్లాడుతూ.. మండలంలోని రామకృష్ణాపూర్ స్టేషన్ పరిది లో గుడుంబా ఽ అక్రమ లిక్కర్ రహిత సమాజం కోసం ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించి తిరిగి అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠినమైన నాన్-బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎవరికైనా అక్రమ గుడుంబా తయారీ సమాచారం తెలిస్తే 8712656572 సెల్ ఫోన్ నెంబర్ కు సమాచారం అందించి పోలీసులకు సహకరించాలనీ పత్రికా ప్రకటనలో తెలిపారు.

## అకానిస్టేబుల్ అంత్యక్రియల్లో పాల్గొన్న ఎస్పీ

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్:** బాధిత కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, జిల్లా పోలీసు వ్యవస్థకు కానిస్టేబుల్ మరణం తీరని లోటుని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియజేశారు. ఈరోజు ఉదయం ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్ నందు వదిలిన నిర్వర్తిస్తున్నటువంటి 2012 బ్యాచ్ కానిస్టేబుల్ రాథోడ్ విలాస్(35) కు ఈరోజు ఉదయం ఇచ్చోడ లో తన స్వగృహం నందు గుండెపోటు రావడంతో, ఇచ్చోడ నుండి ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రికి తరలించే క్రమంలో హాస్పిటల్ నందు పరమపదించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ వెంటనే తన స్వగ్రామం సోనాల మండలం సంపత్ నాయక్ తండ నందు జరుగుతున్న అంతః క్రియలలో పాల్గొని కానిస్టేబుల్ పార్తివదేహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించడం జరిగింది. స్వర్గస్తులైన కానిస్టేబుల్ కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. తక్షణ సహాయర్థం అంతః క్రియల ఖర్చులకై కుటుంబ సభ్యులకు 30 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పోలీసు వ్యవస్థకు కానిస్టేబుల్ మరణం తీరని లోటుని, బాధిత కుటుంబ సభ్యులకు పోలీసు వ్యవస్థ అందుబాటులో ఉంటూ అన్ని సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐలు డి గురు స్వామి, ఎం ప్రసాద్, ఎస్సైలు సాయన్న, సంజయ్ కుమార్, శ్రీ సాయి, పోలీసు అసోసియేషన్ జనరల్ సెక్రటరీ గిన్నెల సత్యనారాయణ, తోటి పోలీసు మిత్రులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే ప్రభుత్వ ధ్యేయం ఆడే గజేందం

**నేరడగొండ, జనవరి 5, సూర్య మేజర్ న్యూస్**

ఇల్లు లేని పేద ప్రజలకు ఇండ్లు ఇవ్వడమే ప్రభుత్వ ధ్యేయమని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆడే గజేందర్ అన్నారు. సోనాల మండలంలోని గుట్ట పక్కకు చెందిన మట్ట షేర్ సింగ్,అరుణ బాయి ఇళ్ల నిర్మాణం పూర్తి అవ్వడంతో సోమవారం రిబ్బన్ కట్ చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటంతో గృహప్రవేశం చేశారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్



మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో పేద ప్రజలకు డబ్బులు బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వకుండా పేద ప్రజల్ని వారి గౌరవాన్ని నిండా ముంచారని అన్నారు. అలాగే 2014 కు ముందు ఇందిరమ్మ ఇళ్ల జాతర జరిగిందని తర్వాత 2024 లో మళ్లీ ఇందిరమ్మ ఇళ్ల జాతర మొదలైందని అన్నారు. రాష్ట్రంలో పేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించాలన్నఉద్దేశం తో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి ఒక ఇంటికి 5 లక్షల రూపాయల ఖర్చుతో ఇల్లు నిర్మించి ఇస్తుందని అన్నారు. అలాగే రానున్న రోజులలో కూడా ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి పేద ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని తెలియజేశారు. అనంతరం గ్రామ ప్రజలు ఆడే గజేందర్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బత్తుల, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు వినోద్, సర్పంచులు శ్రీరామ్ లక్ష్మన్,పూజ సంగ్రామ్, సోనాల పట్టణ అధ్యక్షులు అనిల్, కసరి పోతన్న, పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ పోశెట్టి బీసీ సెల్ అసెంబ్లీ అధ్యక్షులు జంగాల భోజన్న మాజీ సర్పంచ్ రాందాస్ నాయకులు మాధవరావు పటేల్, అమృత రావు,శంకర్, బాలాజీ, జ్ఞానేశ్వర్, వినోద్,సోమన్న, ప్రకాష్, ఆత్మ డైరెక్టర్ ముందే శ్రీధర్, కృష్ణ అంకుష్ను,దర్శన్, తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీకి

## విశ్రాంత ఉద్యోగుల వినతి

**కాగజ్నగర్, జనవరి 5, సూర్య మేజర్ న్యూస్ :**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో ఈరోజు సోమవారం రిటైర్డ్ ఉద్యోగులు అత్యవసరంగా సమావేశం ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్ర చీఫ్ సెక్రటరీకి వినతి పత్రం పంపించారు. ఈ వినతి పత్రంలో తమ సమస్యలను తెలుపుతూ 2024 లో రిటైర్డ్ అయిన ప్రభుత్వ ఉద్యోగులకు ఇప్పటివరకు ఎలాంటి



రిటైర్మెంట్ లాభాలు అందలేదని అందుకు దాదాపు 42 మంది విశ్రాంత ఉద్యోగులు నిరాశ, నిస్పృహలతో, మానసిక క్షభతో బాధపడుతూ మృతి చెందారని ఇప్పటికైనా ప్రభుత్వము స్పందించి న్యాయం చేయాలని అలాగే పే రివిజన్ కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని, మనదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే 6 డి ఏ లు పెండింగ్ లో ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలని, రిటైర్డ్ ఉద్యోగులకు నగదు రహిత హెల్త్ కార్డులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల అసోసియేట్ అధ్యక్షులు పి ఎల్ డబ్ల్యూ రాజేంద్రప్రసాద్, సెక్రటరీ శివప్రసాద్ నాయర్, ట్రెజరర్ అనిల్ కుమార్, మరియు కృష్ణయ్య, రాజేశ్వర్, నరసయ్య, స్వామి, సుభాష్,మురలీధర్ రావు, పురుషోత్తం, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో హ్యాపీ క్లబ్ కార్యక్రమం

**– తల్లిదండ్రులు-పిల్లల బంధాన్ని బలోపేతం చేసేందుకే హ్యాపీ క్లబ్**

**- ప్రిన్సిపాల్ ఎం రమేష్**

**మందమర్రి, జనవరి 5, సూర్య మేజర్ న్యూస్**

కుటుంబ సభ్యుల మధ్య అవగాహన, సంభాషణలు పెంచి, పరస్పర గౌరవాన్ని అభివృద్ధి చేయడంతో పాటు తల్లిదండ్రులు-పిల్లల బంధాన్ని బలోపేతం చేసేందుకే హ్యాపీ క్లబ్ కార్యక్రమం దోహదపడుతుందని శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ ఎం రమేష్ అన్నారు. సోమవారం మందమర్రి పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో నిర్వహించిన ఃహ్యాపీ క్లబ్ః కార్యక్రమంలో



సి బ్యాచ్ కు చెందిన 6 వ తరగతి నుండి 9 వరకు విద్యార్థుల కు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎం రమేష్, డీన్ రవి మాట్లాడుతూ హ్యాపీ క్లబ్ అనేది తల్లిదండ్రులను, పిల్లలను సరదా ఆటలు, కార్యక్రమాల ద్వారా కలిపే ఒక కార్యక్రమని, ఇది పిల్లలతో బలమైన బంధాన్ని పెంచుకోవడానికి, వారి భావోద్వేగ తెలివితేటలను మెరుగుపరచడానికి, ఆత్మ విశ్వాసాన్ని పెంచడానికి సహాయపడుతుందని అన్నారు. విద్యా సంస్థలలో విద్యార్థుల మానసిక శ్రేయస్సు, విద్యా విజయానికి తోడ్పడే ఒక మంచి కార్యక్రమమని తెలిపారు. హ్యాపీ క్లబ్ యొక్క ముఖ్య ఉద్దేశాలను తల్లిదండ్రులకు, పిల్లలకు తెలుపుతూ తల్లిదండ్రుల-పిల్లల బంధాన్ని బలోపేతం చేయడం, సరదా కార్యక్రమాల ద్వారా కుటుంబ సభ్యుల మధ్య అనుబంధాన్ని పెంచుతు, భావోద్వేగ వికాసంతో పిల్లల భావోద్వేగాలను అర్థం చేసుకోవడంలో, నియంత్రించడంలో సహాయపడుతుందని అంతేకాక ఆత్మవిశ్వాసం పెంపునకు పిల్లలలో ఆత్మవిశ్వాసం పెంచడానికి కృషి చేస్తుందని అన్నారు. విద్యా విజయానికి తోడ్పాటులో విద్యా సంస్థలలోని పాఠ్యాంశాలతో పాటు, విద్యార్థులు చదువులో రాణించడానికి ఒక సానుకూల వాతావరణాన్ని సృష్టిస్తుందని హ్యాపీ క్లబ్ యొక్క కార్యక్రమ విశిష్ట వారు వివరించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు వీరిని పాఠశాల యాజమాన్యం డైరెక్టర్ శ్రీవిద్య, చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్, ఏజీఎం అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజు లు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ రవి, ఉపాధ్యాయులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతా ప్రమాణాలకు అత్యధిక ప్రాధాన్యతనివ్వండి

### అన్ని ఏరియాల జీఎం లకు డైరెక్టర్ ల సూచన

**మందమర్రి, జనవరి 05, సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో బొగ్గు నాణ్యతా ప్రమాణాలకు అత్యధిక ప్రాధాన్యతనివ్వాలని, తగిన గ్రేడ్ బొగ్గు సరఫరాకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) వెంకటేశ్వర్లు అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లను ఆదేశించారు. కొత్తగూడెం కార్పోరేట్ కార్యాలయం నుండి ఆయన ఏరియాల జనరల్ మేనేజర్లు, క్వాలిటీ విభాగం



అధికారులతో సోమవారం ప్రత్యేక సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు బొగ్గు మార్కెట్ లో నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఉందని, నాణ్యతా ప్రమాణాలు లేని బొగ్గును వినియోగదారులు స్వీకరించడం లేదని, కనుక బొగ్గు ఉత్పత్తి ప్రదేశం నుంచి మొదలుకొని వినియోగదారులకు పంపించే లోడింగ్ ప్రాంతం వరకు విధులు నిర్వహిస్తున్న అధికారులు, ఉద్యోగులు ప్రతి ఒక్కరూ నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన ఆదేశించారు. నాణ్యత ప్రమాణాల పాటింపుకు వివిధ ఏరియాల్లో తీసుకుంటున్న చర్యలపై సమీక్షంచారు. ఇంకా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) బి వెంకన్న, జనరల్ మేనేజర్ (సీపీపీ) ఎ మనోహర్, జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్, మార్కెటింగ్) టి శ్రీనివాస్, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణా అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు పండ్లు, ఫలహారాలు

## అందచేసిన ముస్లిం మైనార్టీ సోదరులు

**రామకృష్ణాపూర్, జనవరి 05, సూర్య మేజర్ న్యూస్**

రామకృష్ణాపూర్ పట్టణంలోని గణేష్ టెంపుల్ నుండి అయ్యప్ప శబరి యాత్రకు బయలుదేరుతున్న అయ్యప్ప భక్తులకు రామకృష్ణాపూర్ ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ ఈద్గా కమిటీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు పండ్లు, ఫలహారాలు వాటర్ బాటిల్స్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరలుగా



రామకృష్ణాపూర్ పట్టణంలో కుల మతాలకు అతీతంగా హిందూ ముస్లిం అనే భేదం లేకుండా అయ్యప్ప స్వాములకు బిక్ష (అన్నదానం ) పెడుతూ వారి మత విశ్వాసాలను గౌరవిస్తూ సోదర భావంతో కలిసి మెలిసి ఉండడం జరుగుతుందని గత 41 రోజులు గా అయ్యప్ప కఠోర దీక్షను చేపట్టి పవిత్ర అయ్యప్ప దర్శనానికి శబరిమల వెళ్తున్న స్వాముల ప్రయాణం సాఫీగా జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ అందరికీ ముందస్తు మకర సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో పట్టణ ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ముస్లిం సోదరులు ఖాజా షరీఫ్, అంకుష్, షఫీ, మన్సూర్ అహ్మద్, మోహిత్,గౌస్,మేరాజ్, అఫ్జల్, తహర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లె రాజు, గాండ్ల సమ్మయ్య, నీలం శ్రీనివాస్ గౌడ్, విద్య సాగర్, కనకరాజు, సుధాకర్, రాజేష్ గురుస్వామి కృష్ణమూర్తి, అయ్యప్ప స్వాములు వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత

### చెక్కును అందజేస్తున్న సర్పంచ్, నాయకులు

**లోకేశ్వరం జనవరి 05, సూర్య మేజర్ న్యూస్**

లోకేశ్వరం మండలం రాయపూర్ కాండ్లీ కి చెందిన కడారి గంగాధర్ అనారోగ్యంతో బాధపడుతూ ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నాడు. మజూరైన ?.. 40,000 చెక్కును సోమవారం సర్పంచ్ వెంకటేష్ నాయకులతో కలిసి అందజేశారు. ఆస్పత్రి ఖర్చులు నిమిత్తం డబ్బులు మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి మంజూరుకు కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి నాయకులకు గంగాధర్ కుటుంబీకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో ఉప సర్పంచ్ దేవేందర్, నాయకులు నాలం గంగాధర్ గంగయ్య, సట్టాల రత్నయ్య, రాజు, దయాకర్, భోజన్న, తోట నర్సయ్య, కిషన్, సుధాకర్, మోహన్, శ్రీనివాస్, సాయి, గంగారెడ్డి గ్రామస్తులు ఉన్నారు.



## చేప పిల్లల పంపిణి

**తిర్యాణి జనవరి 05, సూర్య మేజర్ న్యూస్**

గుడిపేట గ్రామపంచాయతి కొర్లోశీక గ్రామం లోని దొంపుల వాగులో జిల్లా మత్య శాఖ ఆధ్వర్యంలో 6,లక్షల చేపపిల్లల్ని పంపిణి చేసారు. ఈ కార్యక్రమం లో అధికారి షాంబశివరావు సర్పంచ్ మాడవి తులసి, ఉపసర్పంచ్ కొట్నాక నాందేవి, కోర్వేతఃమోతిరామ్, రాంచందర్, భీంరావ్, కనక దాము పలువురు రైతులు పాల్గొన్నారు.



## తిర్యాణి లో ఎంపీ సమక్షంలో బిజెపిలో చేరిక

**ఖానాపూర్ టౌన్ జనవరి 5 సూర్య మేజర్ న్యూస్**

అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నాగేష్ సమక్షంలో శ్రీరామ్ నగర్ కాలనీలోని 100 మంది యువకులు, మహిళలు బిజెపిలో చేరినారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీలో చేరిన గుమ్ముల అశోక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి,తనవారితో కలిసి బిజెపిలో చేరినట్టు తెలిపినారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్, నాయకులు శ్రీనివాస్, రవీందర్, మహెంధర్, ఎనుగందుల నారాయణ, మనోజ్ తదితరులు ఉన్నారు.

